యోగాతో ప్రశాంతత


పెంట్లవెల్లిలో..


మన్ననూరులో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు


నాగర్‌కర్నూల్‌లో జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో యోగాసనాలు వేస్తున్న స్వయం సేవకులు, మహిళలు


తెలకపల్లిలో..


ఉప్పునుంతలలో..


వెల్దండ మండలం ఏకలవ్య పాఠశాలలో..


నాగర్‌కర్నూల్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో యోగాసనాలు వేస్తున్న వైద్య విద్యార్థులు

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలతో పాటు పలు క్రీడా మైదానాల్లో ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు మాట్లాడుతూ యోగాతో ప్రశాంతత కలుగుతుందన్నారు. యోగాతో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలన్నారు. అచ్చంపేటలో ఎమ్మెల్యే వంశీకృష్ణ హాజరై మాట్లాడుతూ యోగాతో ఒత్తిడిని జయించవచ్చన్నారు. ప్రతి ఒక్కరు యోగా అభ్యాసం చేయాలన్నారు. శారీరక ధృడత్వం కలుగుతుందన్నారు. ప్రతి రోజు యోగా సాధనతో రోగాలు దరిచేరవన్నారు. నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి, తెలకపల్లి, తాడూరు, ఉప్పునుంతల, పెద్దకొత్తపల్లి, కోడేరు, వెల్దండ, తిమ్మాజీపేట, లింగాల, దోమలపెంట, మన్ననూరులలో సాధకులు యోగా ఆసనాలు వేశారు.


కల్వకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో..


ఎల్లికల్ పాఠశాలలో..


దోమలపెంటలో..


కల్వకుర్తిలో


నాగర్‌కర్నూల్‌లో..


మన్ననూరులో..

క్లుప్తంగా

రైతులకు స్ప్రింక్లర్ల పంపిణీ

ఉప్పునుంతల: మండలంలోని కాంసానిపల్లిలో శనివారం రైతులకు ప్రభుత్వం నుంచి సబ్సిడీపై మంజూరైన స్ప్రింక్లర్ల సెట్లను ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు వెల్టూరి రేణయ్య, శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, మహేష్ తదితరులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ తుంపర సేద్యంతో అధిక దిగుబడులు సాధించవచ్చొన్నారు. ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని కోరారు.

రీజియన్ చైర్మన్‌గా జనార్దన్ రెడ్డి

కల్వకుర్తి రూరల్: లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ అధ్యక్షుడిగా, జోన్ చైర్మన్‌గా సేవలు అందించిన సంపతి జనార్దన్ రెడ్డి రీజియన్ చైర్మన్‌గా శనివారం ఎంపికైనట్లు క్లబ్ పీఆర్వో పాషా పేర్కొన్నారు. జిల్లా 320ఏ ఎలక్ట్ గవర్నర్ మహేందర్ కుమార్ రెడ్డి ఆయనను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రీజియన్ పరిధిలో ఉన్న 12 క్లబ్‌లో సేవ కార్యక్రమాలు విస్తృతం చేస్తామన్నారు. ఆయన ఎంపికపై లయన్స్ క్లబ్ బాధ్యులు, సీనియర్లు హర్షం వ్యక్తం చేశారు.

జీలుగ సాగుతో భూసారం వృద్ధి

ఉప్పునుంతల: రైతులు పంటల సాగుకు ముందు పొలంలో జీలుగ సాగు చేసుకొని కలియదున్నుకుంటే పచ్చిరొట్ట ఎరువుతో భూసారం వృద్ధి చెందిన పంటల దిగుబడి ఆశాజనకంగా ఉంటుందని మండల వ్యవసాయాధికారి రమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో రైతులు సాగుచేసిన జీలుగ సాగును ఏఈ పరిశీలించారు. రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ పచ్చిరొట్ట ఎరువుతో భూ మిలో పంటల ఎదుగుదలకు ఉపకరించే పోషక విలువలు పెరుగుతాయని వివరించారు. నేలలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుతుందని తెలిపారు. ఏఈఓ మంజుల, రైతులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

కోడేరు: మండలంలోని జనుంపల్లి గ్రామానికి చెందిన రాములుకు రూ.15,500లు, పస్పుల వెంకటస్వామికి రూ.42,500లు, అంకె శివకు రూ.40 వేలు, చందుకు రూ.21వేలు, పావనికి రూ.15వేలు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి నిధుల మంజూరయ్యాయి. మేరకు శనివారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిపాల్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శ్రీనులు లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.

వెల్దండ: మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన నెంట చరణ్‌జిత్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.9వేలు మంజూరయ్యాయి. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణ లబ్ధిదారుడికి చెక్కు అందజేశారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం

లింగాల: మండలంలోని జీల్గుపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు భూమి పూజ చేసి నిర్వహించి పనులను ప్రారంభించారు. అధికారులు సూచనల మేరకు ఇళ్లు నిర్మించుకోవాలని కోరారు. దశల వారిగా బిల్లులు వస్తాయని వివరించారు. లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని వైఆర్‌ఎం కళాశాల ఆవరణలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రొ. జయశంకర్ చేసిన సేవలను వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో సదానందం గౌడ్, యాదయ్య, బాలరాజు, శ్రీనివాస్, రామకృష్ణ, వెంకటయ్య, శరత్ తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ

తెలకపల్లి: మండలంలోని చిన్నముద్దునూరు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యా స్వేచ్ఛ హక్కు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.2 వేలు విలువగల నోటు పుస్తకాలు, పలకలు ఇతర సామాగ్రిని ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, విద్యా స్వేచ్ఛాహక్కు ఫౌండేషన్ చైర్మన్ వాసు దేవరావు అందేశారు. ఉపాధ్యాయులు చంద్రమోహన్ రెడ్డి, రజిత ఉపాధ్యాయులు ఉమ, శ్రీలత, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలి

నాగర్‌కర్నూల్ రూరల్: రైతులందరికీ రుణమాఫీ చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి సూర్య శంకర్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక లక్ష్మణాచారి భవనంలో నిర్వహించిన రైతు సంఘం జిల్లా సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో క్రిష్టాజీ, రవీందర్, అంజి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

తిమ్మాజీపేట: నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకుంటామని ఏఓ కమల్ కుమార్ హెచ్చరించారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విత్తనాలు, ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. మారేపల్లిలోని హాకా కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. రైతులకు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలన్నారు.

ఎంఈఓ ఆకస్మిక తనిఖీ



లింగాల: మండలంలోని అవుసలికుంట, కొత్తకుంటపల్లి ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం, విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. గ్రామాల్లో ఇంటింటి తిరిగి బడికి రాని పిల్లలను గుర్తించాలని సూచించారు. అదే విధంగా ఇప్పటికే పాఠశాలలో నమోదు అయిన విద్యార్థులు పాఠశాలకు రాక పోతే వారిని రప్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

పత్తి పంటకు విత్తనశుద్ధి తప్పనిసరి



లింగాల: పత్తి పంటను సాగు చేసే రైతులు ముందుగా విత్తన శుద్ధి చేయాలని మండల వ్యవసాయాధికారి జి.అనిల్, ఏఈఓ భరత్‌కుమార్ రైతులకు సూచించారు. మండలంలోని సూరాపూర్ శివారు లో వానా కాలంలో సాగు చేసిన పత్తి పంటను శనివారం ఏఓ, ఏఈఓ పరిశీలించారు.ఈ సందర్భంగా పత్తి సాగులో అనుసరించాల్సిన పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజశేఖర్‌రావు, రైతులు పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగు లాభదాయకం

కోడేరు: ఆయిల్‌పామ్ సాగు లాభదాయకమని జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమల శాఖ అధికారి వెంకటేష్ అన్నారు. శనివారం మండలంలోని జనుంపల్లిలో 2022-23లో ఎర్రోళ్ల రాజు సాగు చేసిన ఆయిల్‌పాం పంటను పరిశీలించారు. జిల్లాలో మొత్తం 1929 మంది రైతులకు గాను 7118 ఎకరాల్లో ఆయిల్‌పాం సాగు చేపట్టినట్లు తెలిపారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో 488 మంది రైతులకు గాను 1490 ఎకరాల్లో సాగు అయ్యిందని వివరించారు. కార్యక్రమంలో కొల్లాపూర్ ఉద్యానవన అధికారి లక్ష్మణ్, ఏఈఓ నవ్య, రాకేష్, శివ భార్గవ్, రాము, ప్రదీప్ పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

కొల్లాపూర్ రూరల్: ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని పాఠశాలలో ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే చేశారు. విద్యార్థులందరికీ పుస్తకాలు పంపిణీ చేయాలన్నారు. నాయకులు పాల్గొన్నారు.

‘స్వచ్ఛభారత్’ పనుల్లో పురోగతికి చర్యలు

నాగర్‌కర్నూల్: స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా చేపట్టిన వివిధ పనుల్లో ఎప్పటికప్పుడు పురోగతి ఉండేలా చర్యలు తీసుకుంటునట్లు కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం నాగర్ కర్నూల్ జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో స్వచ్ఛభారత్ మిషన్, స్వచ్ఛ సంరక్షణ్ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా చేపట్టిన వివిధ పనుల పురోగతిపై ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓలు, అదనపు కలెక్టర్ దేవ సహాయంతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలను మరింత అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షణ్ ద్వారా చేపట్టిన పనులను పర్యవేక్షించేందుకు కేంద్ర బృందాలు జిల్లాలో పర్యటించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని 461 గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత, తాగునీరు ఆరోగ్యం తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి తగిన విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనులను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలో 40 లక్షల మొక్కలు నాటాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2025 పోస్టర్‌ను ఆవిష్కరించినారు. సమావేశంలో డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, పీడీ డీఆర్డీఏ చిన్న ఓబులేసు, డీపీఓ రామ్మోహన్ రావు, అదనపు పీడీ రాజేశ్వరి తదితరులు ఉన్నారు.


స్వచ్ఛ సర్వేక్షణ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

రేషన్ డీలర్లపై చర్యలు తీసుకోవాలని వినతి

కల్వకుర్తి రూరల్: రేషన్ వినియోగదారులను ఇబ్బందులకు గురిచేస్తూ, సమయపాలన పాటించని రేషన్ డీలర్లపై చర్యలు తీసుకోవాలని బీజేపీ పట్టణాధ్యక్షుడు బాబీ దేవ్ ఆధ్వర్యంలో శనివారం ఆర్డీఓ శ్రీను నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాబీదేవ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఇస్తున్న రేషన్ బియ్యాన్ని మూడు నెలలకు సరిపడా ఒకేసారి పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టారని వివరించారు. కాగా కొంతమంది రేషన్ డీలర్లు సమయపాలన పాటించకుండా వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రేషన్ దుకాణాల వద్ద ప్రధాని నరేంద్ర మోదీ ఫొటో కనబడేలా పెట్టాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు నరెడ్ల శేఖర్ రెడ్డి, బోడ నరసింహ, గంజోజు గంగాధర్ మండల పార్టీ అధ్యక్షుడు మట్ట నరేష్ గౌడ్, రామ్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, అభి గౌడ్, శ్రీధర్, శివ తదితరులు పాల్గొన్నారు.


ఆర్డీఓకు వినతిపత్రం ఇస్తున్న బాబీ దేవ్ తదితరులు

కాంగ్రెస్‌లో చేరిక

మన్ననూర్: అమ్రాబాద్ మండల కేంద్రంలో బీజేపీకి చెందిన నాయకులు శనివారం ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు వేసి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చేసి ఇతర పార్టీల నాయకులు చేరడం శుభపరిణామమన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గోలి శివ, మండల ఉపాధ్యక్షుడు కుమార్‌గౌడ్, యువజన నాయకులు అంజి, ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హరినారాయణ, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బాలింగంగౌడ్, ఉమామహేశ్వర ఆలయ కమిటీ సభ్యుడు తిరుపతయ్య గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు గోలి మల్లేష్, సాజిద్, మహమ్మద్ సమీ తదితరులు పాల్గొన్నారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

విధుల్లో అలసత్వం వహించొద్దు

నాగర్‌కర్నూల్ క్రైం: విధుల్లో అలసత్వం వహించొద్దని డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. వెంకటదాసు సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రిని ఆయన సందర్శించారు. పీపీ యూనిట్ ద్వారా గర్భిణులు, నవజాత శిశువులు, చిన్నారులకు అందిస్తున్న ఆరోగ్య సేవలను, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో పుట్టిన ప్రతి శిశువుకు 24 గంటల్లోపు తప్పనిసరిగా బీసీజీ, హెపటైటిస్ బీ, పోలియో వ్యాక్సిన్‌లను ఇవ్వాలన్నారు. వ్యాక్సిన్ నిల్వ చేస్తున్న తీరును, శీతలీకరణం పరిస్థితిని వైద్యాధికారి సంతోష్ అభిరామ్ వివరించారు. సుఖ ప్రసవాలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. హెల్ప్ డెస్క్ సేవలకు సెల్: 9014932408 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఆస్పత్రి పర్యవేక్షకులు మరియమ్మ, వనిత, ఆరోగ్య కార్యకర్తలు నర్సింగమ్మ, కల్పన, సునీత, హెల్ప్ డెస్క్ ఇన్‌చార్జ్ టి. యాదగిరి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

తాడూరు: మండలంలోని అంతారంలో జ్ఞానవికాస భారతి ఆధ్వర్యంలో యూపీఎస్ పాఠశాల ఆవరణలో 28 వార్షికోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్రతిభ స్కాలర్ షిప్‌లు అందించారు. జ్ఞాన వికాస సంఘం అధ్యక్షుడు సంజీవయ్యగౌడ్, అమరేందర్, ధర్మేందర్, వికాస భారతి సభ్యులు సుధారాణి, బ్రహ్మాచారి, హెచ్‌ఎం శేషగిరి, మాజీ సర్పంచ్ చిన్నరాములుపాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మించాలి

వెల్దండ: మండల కేంద్రం నుంచి రాచూర్‌కు బీటీ రోడ్డు నిర్మించాలని జాతీయ మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి పేర్కొన్నారు. శనివారం రాచూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న గ్రామాలకు రోడ్లు నిర్మాణాలు చేయడం లేదని విమర్శించారు. 10 ఏళ్ల బీఆర్‌ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. గత ప్రభుత్వం ఎప్పుడు ఎన్నికలు వచ్చిన రాచూర్‌లో బీటీ రోడ్డు నిర్మాణం చేస్తామని ఎన్నికల హామీగా మార్చుకున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. గ్రామస్తుల, విద్యార్థులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే బీటీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సురేష్‌రెడ్డి, గంగాధర్‌రావు, గణేష్, శివ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



కందనూలు: ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని మాజీ సీబీఐ అధికారి జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో జేఎస్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాలమూరు మట్టి మాణిక్యాలకు ప్రతిభా పురస్కారాలు-2025 పేరిట జిల్లాలో 10 తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా మాజీ సీబీఐ అధికారి జేడీ లక్ష్మీనారాయణతో పాటు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి, డీఈఓ రమేష్‌కుమార్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు ప్రణాళిక ప్రకారంగా చదివితే విజయ లక్ష్యం సాధ్యమన్నారు. గ్రామానికి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. జేఎస్ఆర్ ఫౌండర్ జమ్ముల సతీష్ రెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్‌పై కేసు నమోదు

తెలకపల్లి: ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై కేసు నమోదైన ఘటన శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 17న అచ్చంపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఉదయం లింగాల మీదుగా తెలకపల్లికి వస్తుండగా మండల కేంద్రంలోని లింగాల రోడ్డులో పెట్రోల్ బంక్ సమీపంలో కుంగిన కల్వర్టును గమనించకుండా వేగంగా వెళ్లడంతో బస్సు ఎగిరి వేయడంతో బస్సులో ఉన్న లక్నారం గ్రామానికి చెందిన గౌరమ్మ, కమ్మరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంజనమ్మలకు తీవ్ర గాయాలయ్యాయి. గౌరమ్మ భర్త వెంకటయ్య శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్ సమద్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

త్వరలో రోడ్డు పనులకు మార్కింగ్



మన్ననూర్: అమ్రాబాద్ మండల కేంద్రంలో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులకు త్వరలో రోడ్డు పనులకు మార్కింగ్ వేస్తామని పంచాయితీర్ డీఈ చెన్నయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయా పనులకు సంబంధించి అధికారులతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంతర్గత రోడ్లతో పాటు అండర్ డ్రైయినేజీ, అమ్రాబాద్-మద్దిమడుగు ప్రధాన రోడ్డు మార్గం పనుల కోసం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ రూ.6.80 కోట్లు నిధులు మంజూరు చేయించారన్నారు. టెండర్ల పూర్తయ్యాయని వివరించారు. కార్యక్రమంలో పంచాయితీరాజ్ ఏఈ రుక్మందన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ వెంకటయ్య, రోడ్డు కాంట్రాక్టర్ హేమంత్, రాజేష్‌రెడ్డి, నాయకులు కల్ముల నాసరయ్య, ఖైరత్, కృష్ణయ్య పాల్గొన్నారు.

‘అసత్య ప్రచారం సరికాదు’

మన్ననూర్:అమ్రాబాద్-మద్దిమడుగు ప్రధాన రహదారి నిర్మాణానికి ఆటంకంగా ఉన్న స్వామి వివేకానంద విగ్రహాన్ని ప్రస్తుతం ఉన్న ప్రాంతం నుంచి తరలించే క్రమంలో కాంగ్రెస్ నాయకులు అవాస్తవాలు మాట్లాడటం సరి కాదని స్వామి వివేకానంద యూత్ అధ్యక్షుడు నోముల పరమేష్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. విగ్రహాన్ని తొలగించే అంశంపై ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో ఇదివరకే సానుకూలంగా మాట్లాడారని కాని కొందరు కాంగ్రెస్ నాయకులు మరోలా మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఒకసారి విగ్రహాన్ని తొలగించాలని మరోసారి విగ్రహాన్ని అలాగే ఉంచాలని రెండు నాలుకల ధోరణితో వ్యవహరించడం సరికాదన్నారు. కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయం చేస్తూ వివేకానంద సంఘం సభ్యులపై నిందలు వేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పరమేష్‌గౌడ్, మోహన్‌గౌడ్, సాయిశివ గౌడ్, అకిత్‌గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్ పాల్గొన్నారు.

ఆటో అదుపుతప్పి ముగ్గురికి గాయాలు

తిమ్మాజీపేట: ఆటో అదుపుతప్పి ముగ్గురికి గాయాలైన ఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం తిమ్మాజీపేట నుంచి ఎదిరేపల్లి వెళ్తేండగా మార్గమధ్యలో ఆటో అదుపుతప్పి చెట్టును ఢీకొన్నది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న మీసాల మాసయ్య, మీసాల బక్కమ్మతో పాటు మరొకరికి గాయాలయ్యాయి.

నిర్వాసితులకు పునరావాసం కల్పించాలి



చారకొండ: మండలంలోని సిర్సనగండ్ల నిర్వాసితులకు తక్షణమే ప్రభుత్వం పునరావాసం కల్పించాలని సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు అన్నారు. శనివారం సిర్సనగండ్లలో నిర్వాసితులను కలిసి ఓదార్చారు. అక్రమంగా కూల్చిన ఇళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ కోర్టు ఉత్తర్వుల పేరుతో ఇళ్లను కూల్చడం దుర్మార్గమన్నారు. అనంతరం 34 మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 వేలు, 25 కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, మాడ్గుల మాజీ జెడ్పీటీసీ రవితేజ, చారకొండ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రవీందర్, మాజీ కోఆప్షన్ సభ్యులు సలీం, సింగిల్ విండో డైరెక్టర్ రమేష్, మాజీ సర్పంచ్‌లు తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

తాడూరు: ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాల్‌నర్సింహ పిలుపునిచ్చారు. శనివారం తాడూరులో సీపీఐ మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేడ్కర్ విగ్రహం నుంచి ర్యాలీ చేపట్టారు. అనంతరం బాల్‌నర్సింహ పార్టీ జెండా ఎగురవేసి మాట్లాడారు. నల్లధనం వెలికితీత, ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు, ధరల నియంత్రణ హామీలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం గాలికొదిలేసిందని అన్నారు. ప్రజల పక్షాన సీపీఐ నిరంతర పోరాటం చేస్తుందన్నారు. వార్ల వెంకటయ్య, శివశంకర్, భరత్, చంద్రమౌళి, రామకృష్ణ, కురుమూరి తదితరులు ఉన్నారు.